క్లుప్తంగా

ఉపాధ్యాయుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఖమ్మంసహకారనగర్: నూతన నియామకం జరిగిన చోట డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న ఉపాధ్యాయులను వెంటనే వారి పాఠశాలలకు పంపించాలని, బదిలీల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలని టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. డీఈవోకు అనేక సార్లు వినతిపత్రం ఇచ్చినప్పటికీ చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి.నాగేశ్వర రావు, విజయ్ అన్నారు.

బైండ్ల కులాన్ని ఎస్సీ-ఏలో చేర్చాలి



కమిషన్ ముందు కళా ప్రదర్శన

నేలకొండపల్లి: బైండ్ల సామాజిక వర్గాన్ని ఎస్సీ-ఏ జాబితాలో చేర్చించాలని బైండ్ల భవనీయ సంఘం రాష్ట్ర కార్యదర్శి సాడెపొంగు వెంకటేశ్వర్లు ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను గురువారం కలిసి వినతిపత్రం అందించారు. కమిషన్ ముందు జమిడిక వాయిద్యాలతో కళాప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బైండ్ల కులాన్ని సామాజికంగా, ఆర్థికంగా విద్య, ఉద్యోగ, ఉపాధి రాజకీయంగా వెనకబడిన కులంగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కందుకూరి మహేష్, చిన్న పొంగు ప్రభాకర్, అనిల్, మధు, బంగారు లక్ష్మణ్, నవీన్, రమేస్, మహేష్, రామారావు, చందు, వీరస్వామి, లక్ష్మినర్సయ్య పాల్గొన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను బీఆర్ అంబేడ్కర్ ప్రజాసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లింగాల మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఆర్టికల్ 341 ప్రకారం రాజ్యాంగ విరుద్ధమన్నారు. వినతి అందించిన వారిలో గుంటేడి వీరభద్రం, దామల్ల సత్యం, కొరివి దయానంద్, పుష్పరాజ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని టౌన్-3 సెక్షన్ 11 కేవీ ఆర్టీఓ ఆఫీస్, గట్టయ్య సెంటర్ ఫీడర్ల పరిధిలో విద్యుత్‌లైన్లకు ఆటంకంగా ఉన్న చెట్లకొమ్మల తొలగింపు కారణంగా శుక్రవారం ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈఈ బి.తావుర్యా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త మున్సిపల్ కార్యాలయం, గట్టయ్య సెంటర్, శ్రీరామగిరి, శ్రీశ్రీశ్రీ హోటల్, ఆర్టీఓ ఆఫీస్ ఏరియా, రమణ గుట్ట, వికలాంగుల కాలనీలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు.

ఖమ్మం అర్బన్: నగరంలోని టేకులపల్లి ఫీడర్ మరమ్మతుల దృష్ట్యా నేడు ఉదయం 8-30 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 వరకు చైతన్యనగర్, టేకులపల్లి, ఇందిరానగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఖమ్మం అర్బన్ ఏఈ చావా లక్ష్మణ్ తెలిపారు.

అవార్డు అందజేత

నేలకొండపల్లి: లైఫ్ టైం అచీవ్‌మెంట్ ఇన్ సోషల్ సర్వీస్ అవార్డును పైనంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు బాబురావు అందుకున్నారు. రిహాబిలేషన్ ఆఫ్ గౌతమ్ బుద్ధ చక్రవర్తి సొసైటీ 13వ వార్షికోత్సవం బౌద్ధక్షేత్రం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన పలువురును ఘనంగా సన్మానించారు. విద్యా సేవా, సామాజిక సేవలను గుర్తించి సొసైటీ వారు బాబురావును సన్మానించి అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి.చలపతిరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, సొసైటీ వ్యవస్థాపకుడు వెంకటేశ్వర్లు, సంస్థల ప్రతినిధులు డీ.ఎల్.రాంబాబు, విజయ, తమలపాకుల సైదులు, పత్తిపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

కామేపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ నెల్లూరి చందన ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది సెమీ క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంచుకుని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సీహెచ్ఓ సుధారాణి, హెచ్ఈఓ వెంకటేశ్వర్లు, ఎస్ఎన్ పుష్పలత, దీనాకుమారి, హెచ్ఎస్ లక్ష్మీ, నరేంద్ర, రాధాకృష్ణ, ఎల్‌టీ ఉమామహేశ్వరరావు, ఏఎస్ఎం, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

డెత్ పాస్‌గా..

ప్రమాదాలకు నిలయంగా బైపాస్ రోడ్డు

- అతివేగంగా వెళ్తున్న వాహనాలు
- నిత్యం చోటుచేసుకుంటున్న ప్రమాదాలు
- నియంత్రణ చర్యలు కోరుతున్న ప్రజలు



ప్రమాదాలకు నిలయంగా మారిన నూతన బస్టాండ్ ఎదుట బైపాస్ రోడ్డు

ఖమ్మంక్రైం: నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించటానికి పెద్ద వాహనాలు సులువుగా వెళ్లటానికి నిర్మించిన బైపాస్‌రోడ్డు ఇప్పుడు డెత్‌పాస్‌గా మారింది. నిత్యం చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల్లో కొంత మంది మృత్యువాత పడుతుంటే, కొంతమంది క్షతగాత్రులు అవుతున్నారు.

శ్రీశ్రీ సర్కిల్‌నుంచి ఏదులాపురం వరకు..

నగరంలో శ్రీశ్రీ సర్కిల్ నుంచి ఏదులాపురం వరకు బైపాస్ రోడ్డు ఉంది. నగరంలోకి రాకుండా ఈ బైపాస్ గుండా వరంగల్, కోదాడ, హైద్రాబాద్ వెళ్లిపోవచ్చు. దీంతో ద్విచక్రవాహనాల నుంచి పెద్ద గ్రానైట్ బండలు తరలించే లారీల వరకు నిత్యం వేలాది వాహనాలు భద్రాచలం, సత్తుపల్లి, రాజమండ్రి, వైజాగ్ వైపునకు వెళ్తుంటాయి. అయితే కొన్నేళ్ల కిందటి వరకు బైపాస్‌రోడ్డులో ట్రాఫిక్ అంత ఉండేదికాదు. కానీ ప్రస్తుతం బైపాస్ కూడా నగరంలో ఒక భాగం కావటం నూతన బస్టాండ్ కూడా ఇదే రోడ్డులో ఏర్పాటు చేయటంతో జనరద్దీ కూడా పెరిగింది. దీంతో రాకపోకలు సైతం విపరీతంగా పెరిగిపోయాయి.

స్పీడ్‌కు కళ్లెం లేదు..

బైపాస్‌లో వాహనాల స్పీడ్‌కు కళ్లెం వేసే వారు లేరు. దీంతో విచ్చలవిడిగా వాహనాలను అత్యంత వేగంతో నడుపుతూ రోడ్డు ప్రమాదాలు జరగటానికి కారణం అవుతున్నారు. ఎక్కడా స్పీడ్ బ్రేకర్లు లేకపోవటంతో కేవలం ఎన్టీఆర్ సర్కిల్, ఆర్‌టీవో ఆఫీస్ సర్కిల్ వద్ద తప్ప సిగ్నల్ పాయింట్‌లు ఎక్కడా లేకపోవటంతో అతివేగంగా వాహనాలు, రోడ్డు దాటుతున్న పాదాచారులను సైతం ఢీ కొడుతున్నాయి.

నూతన బస్టాండ్ ముందు మరింతగా..

నూతన బస్టాండ్ ఏర్పాటు కావటంతో ఆ ప్రాంతంలో ప్రయాణికుల రద్దీ పెరిగింది. ఆ ప్రాంతంలో రోడ్డు దాటుతున్న సమయంలో అటు, ఇటు వెళ్తున్న వాహనాలు ఢీ కొనటంతో మృత్యువాతపడుతున్నారు. ఇటీవల ఆ ప్రాంతంలో రోడ్డు దాటుతుండగా అమ్మంపాలెంకు చెందిన పూజారి కిషోర్ శర్మ బైక్‌ను లారీవేగంగా వచ్చి ఢీ కొనటంతో అక్కడిక్కడే లారీ టైర్ల క్రింద పడి దుర్మరణం పాలయ్యాడు. గతంలో సైతం పలువురు బస్టాండ్ ముందు జరిగిన ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. బస్టాండ్‌లో నుంచి వస్తూ వెళ్తున్న బస్సులు రోడ్డు క్రాస్ చేస్తున్న సమయంలో అటుగా, ఇటుగా వేగంతో వస్తున్న లారీలు ఎక్కడ ఢీ కొంటాయోనని బిక్కుబిక్కుమంటూ డ్రైవర్లు రోడ్డు దాటుతున్నారు. అదేవిధంగా కరుణగిరి, రైల్వే బ్రిడ్జి, ఏదులాపురం ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు బాగా పెరిగాయి. ఇటీవల ఆర్టీసీ బస్ వేగంగా ఢీకొని ఇద్దరు యువకులు అక్కడిక్కడే వరంగల్ క్రాస్‌రోడ్డు సమీపంలో మృతిచెందారు.. అదేవిధంగా రెండేళ్ల క్రింతం కరుణగిరి బ్రిడ్జిపై మద్యం మత్తులో ఉన్న లారీ డ్రైవర్ లారీని బైక్‌ను ఢీకొనడంతో బైక్‌పై ఉన్న ఇంటర్ విద్యార్థి మృతిచెందాడు. అదేవిధంగా లారీ ఢీకొనగా ఇద్దరు భార్యభర్తలు రాపర్తినగర్ రైల్వేబ్రిడ్జిపై లారీ ఢీ కొని మృతిచెందారు. ఇప్పటికైనా బైపాస్‌రోడ్డులో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించటానికి పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాద నివారణ చర్యలు

- రోడ్డుపై ఎక్కడా కూడా కనీసం నిబంధన సూచిక బోర్డులు కనిపించవు. బోర్డులను ఏర్పాటుచేయాలి.
- చాలా ప్రమాదాలు మద్యం మత్తులో జరుగుతున్నాయి. బైపాస్ రోడ్డు ప్రాంతంలో ప్రతీరోజు డ్రెంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలి.
- ముఖ్యంగా నూతన బస్టాండ్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ ఏర్పాటు చేయాలి
- అదే విధంగా వాహనాల స్పీడ్‌ను నియంత్రించడానికి ఒక పెట్రోకార్‌ను బైపాస్ మీద నిరంతరం గస్తీ తిరిగేలా ఏర్పాటు చేయాలి. పెట్రోకార్‌లో ఉన్న సిబ్బంది హెచ్చరిస్తే వాహనాల వేగాన్ని తగ్గించే వెసులుబాటు ఉంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



రఘునాథపాలెం: నిర్వాసితులకు పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి తుమ్మల

రఘునాథపాలెం: రైల్వే మూడో లైన్ నిర్వాసితులు, వారికి కేటాయించిన స్థలాలలో ఇంటి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, వారికి అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైల్వే మూడో లైన్ ఏర్పాటుతో భూములు కోల్పోయిన వారికి గురువారం మంత్రి తుమ్మల వెంకటాయపాలెంలో ఇళ్ల పట్టాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైల్వే మూడో లైన్ కింద పూర్తిగా ఇళ్లను కోల్పోయిన 58 మందికి వెంకటాయపాలెంలో 75 గజాల చొప్పున ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని, వీరికి పట్టాలతో పాటు ఇంటి విలువ పరిహారం, సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం అందించిన పరిహారం సద్వినియోగం చేసుకుంటూ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ నరసింహారావు, కార్పొరేటర్లు తోట రాములు, కమర్తపు మురళీ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి పనులు పూర్తి చేయాలి

ఖమ్మంవన్‌టౌన్: ఉగాది నాటికి చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నర్తకి థియేటర్ రోడ్డులోని డివిజన్ 32, 36లో రైల్వే నిధులు రూ.3.03 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్డు, కాల్వలు, పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం ఆర్డీఓ నర్సింహారావు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలని వినతి..

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఆటో కార్మికులకు, అంగన్‌వాడీ, ఆశా, మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఆటోవర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ విప్లవ్ కుమార్, బొల్లిని నాగరాజుయాదవ్, జంగిలిప్రసాద్, లోటస్ బాబా, మధుగౌడ్, వెంకట్‌నాయుడు, రాజు తదితరులున్నారు.

పంట అవశేషాలను కాల్చొద్దు..



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

కూసుమంచి: వరి కోతలు పూర్తయినందున రైతులు పంట అవశేషాలను కాల్చొద్దని కూసుమంచి ఏడీఏ సరిత, ఏఓ వాణి సూచించారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో రైతులు వరి అవశేషాలను తగులబెడుతుండగా వారు అక్కడకు చేరుకుని రైతులతో మాట్లాడారు. అవశేషాలను తగులబెట్టడం వలన కలిగే అనర్థాలను వివరించారు. అవశేషాలను కలియదున్నటంతో కార్బన్, నత్రజని, భాస్వరం భూమిలో కలిసి పంటలకు ఉపయుక్తంగా మారుతుందన్నారు.

సమస్య పరిష్కరించే వరకూ సమ్మె



సమ్మె శిబిరంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు

ఖమ్మంసహకారనగర్: విద్యాశాఖలోని సమగ్ర శిక్ష ఉద్యోగులకు పే స్కేల్ ఇవ్వాలని నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం సరిగా స్పందించకపోవడంతోనే సంపూర్ణ సమ్మె కొనసాగుతోందని తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎస్‌కె.మహబూబ్‌పాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝూన్సీ సౌజన్య అన్నారు. గురువారం నుంచి కలెక్టరేట్ వద్ద ధర్నాచౌక్‌లో సమ్మె శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రధాన సమస్య అయిన పే స్కేల్ పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందించాలని కోరారు. టీపీయూఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తమరెడ్డి, ఏటీటీయూసీ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పద్మ మాట్లాడుతూ... పే స్కేల్ సమస్యను పరిష్కరించని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్‌సుందర్, ఉమ, సంధ్యారాణి, సంఘ నాయకులు నిర్మల, విజయలక్ష్మి, అనిల్, వీరస్వామి, ఇస్మాయిల్, సాంబశివరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ, నాయకులు

తిరుమలాయపాలెం: ఇటీవల మృతిచెందిన మండలంలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఊడుగు రామయ్య కుటుంబాన్ని ఎమ్మెల్సీ తాత మధుసూదన్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా రామయ్య చిత్రపటం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు. డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భాషబోయిన వీరన్న, నాయకులు మంచ నాయక్, ధరావత్ శంకర్ నాయక్, ఎస్‌కె.చందు, వెంకటేశ్వర్లు, రవి పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలివ్వాలి

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నగర స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణలో గత ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, నాయకులు శిరోమణి, మంగతాయి ,శోభ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చోడును మండల కేంద్రంగా చేయాలి

తిరుమలాయపాలెం: బచ్చోడును మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య డిమాండ్ చేశారు. బచ్చోడులో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తిమ్మిడి హనుమంతరావు, జక్కుల యాదగిరి, వెన్న బోయిన వెంకటరమణ, గొర్రెపాటి దరగయ్య, గుజ్జ రాంబాబు, ఎస్ వెంకన్న, ఉపేందర్ రెడ్డి, అంగిరేకుల పిచ్చయ్య, గొర్రెపాటి వీరబాబు, శ్రీకాంత్, రంజిత్, రామచంద్రు, ఉప్పయ్య, నందిపాటి శ్రీను పాల్గొన్నారు.

సమస్యలు పట్టించుకునేదెవరు?

- అధికారుల ఎదుట కార్పొరేటర్లు ఆవేదన



సమస్యలు చెప్పుకుంటున్న కార్పొరేటర్లు

ఖమ్మంమయూరిసెంటర్: డివిజన్లలో సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సమస్యలు ఉన్నాయని చెప్పినా స్పందించడం లేదని పలువురు కేఎంసీ కార్పొరేటర్లు మేయర్, కమిషనర్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష అనంతరం మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్యలు కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ.. డివిజన్లలో మరమ్మతులకు గురైన డ్రెయినేజీలు, రోడ్లను బాగు చేయడం లేదని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీధి దీపాలు వెలగడం లేదని చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు.

కాంట్రాక్టర్ల ఆందోళన..

కార్పొరేటర్లతో మేయర్, కమిషనర్ సమావేశం నిర్వహిస్తున్న సమయంలో ఓ నాయకుడి సమక్షంలో సమావేశ మందిరంలోకి వచ్చిన కాంట్రాక్టర్లు తమ పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఆందోళనకు దిగారు. మేయర్, కమిషనర్ స్పందించి కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఆలస్యంగా సమాచారం..

మంత్రి తుమ్మల సమీక్షా సమావేశానికి కార్పొరేటర్లు సగం మంది కూడా హాజరు కాలేదు. గంటన్నర ముందు సమాచారం అందడంతో చాలా మంది కార్పొరేటర్లు సమావేశానికి రాలేకపోయారనే చర్చ కేఎంసీలో జరుగుతుంది.

రైతులపై వివక్ష చూపుతున్న ప్రభుత్వం



మాట్లాడుతున్న హేమంతరావు

ఖమ్మం మామిళ్లగూడెం: కేంద్ర ప్రభుత్వం రైతులపై వివక్ష చూపుతుందని, బీజేపీది రైతు వ్యతిరేక ప్రభుత్వమని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు అన్నారు. బుధవారం ఖమ్మం సీపీఐ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కనీస మద్దతు ధరల హామీ చట్టాన్ని అమలు చేయటం లేదని, నల్లచట్టాలను ఉపసంహరించుకుంటామని చెప్పినప్పటికీ ఆదశగా మోదీ ప్రభుత్వం పనిచేయకుండా ఆచట్టాలను దొడ్డిదారిన అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, నాయకులు వెంకటరెడ్డి, రాణి, సుధాకర్, రాంకోటి, ప్రసాద్, వెంకటనర్సయ్య, శ్రీనివాస రావు,సత్యం తదితరులు పాల్గొన్నారు.

నాయకులతో సమావేశం



ఖమ్మంరూరల్: మాట్లాడుతున్న ఎంపీడీఓ

ఖమ్మంరూరల్: మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీఓ కుమార్ సమావేశం నిర్వహించారు. ఎంపీఓ రాజారావు, నాయకులు పాల్గొన్నారు.

కూసుమంచి: ఈనెల 7న ప్రచురించిన పంచాయతీ ముసాయిదా పోలింగ్ స్టేషన్లపై గురువారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి సమావేశం నిర్వహించారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. 17న పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు.

నేలకొండపల్లి: మండలంలోని 32 పంచాయతీల్లో వార్డులు, పోలింగ్ కేంద్రాలకు సమావేశంలో అఖిల పక్షం నాయకులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. మొత్తం 300 వార్డులకు గాను, 300 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎంపీఓ శివ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, వంగవీటి నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, సేవాదళ్ నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, నరేష్ పాల్గొన్నారు.

ఘనంగా ఇరుముడి

కామేపల్లి: మండలంలోని గరిడేపల్లిలో అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గురువారం గ్రామంలోని ముత్యాలమ్మతల్లి దేవాలయంలో గురుస్వాములు ధరావత్ వీరన్న, బానోత్ రాములు, లేతాకుల మహబూబ్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులకు ఇరుముడి కట్టుకుని శబరిమలైకు బయలుదేరారు. అనంతరం మహా అన్నదానం చేశారు. వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, గింజల నరసింహారెడ్డి, రాజేష్, గోపి, రాంజీనాయక్, ప్రసాద్, బోనాత్ మత్రు, మంగమ్మ, మహేష్ సన్నా తదితరులు పాల్గొన్నారు.

ధాన్యంలో నాణ్యత పాటించాలి

కామేపల్లి: రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు నాణ్యత పాటించి తీసుకురావాలని ఏఓ భూక్యా తారాదేవి అన్నారు. గురువారం మండలంలోని పండితాపురం గ్రామంలో కొండాయిగూడెం పీఏసీఎస్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వేదిత, రైతులు అంబడిపూడి వీరయ్య, తమ్మినేని నాగేశ్వరరావు, శీలం విష్ణువర్ధన్‌రెడ్డి, చల్లా వెంకటనారాయణ, రామారావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణతో అన్ని కులాలకు న్యాయం జరగాలి

ఖమ్మం మామిళ్లగూడెం: ఎస్సీ వర్గీకరణతో అన్ని కులాలకు న్యాయం జరగాలని టీపీసీసీ మాజీ కార్యదర్శి వక్కలగడ్డ సోమచంద్ర శేఖర్ కోరారు. బుధవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీఎం వంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసి జిల్లాల వారీగా దళిత సంఘాలు, మేధావుల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవటం అభినందనీయమన్నారు. దీనిపై ఖమ్మం వచ్చిన ఏకసభ్య కమీషన్ జస్టిస్ షమీమ్ అక్తర్‌కు వివిధ అంశాలపై వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రేటరీ కస్తాల క్రాంతి కుమార్, తోళ్ల రాకేష్ పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

కామేపల్లి: మండలంలోని కొత్తలింగాల శ్రీ కోటమైసమ్మతల్లి దేవాలయంలో హుండీ ఆదాయాన్ని దేవాదాయశాఖ పరిశీలకులు అనిల్‌కుమార్ ఆధ్వర్యాన గురువారం లెక్కించగా రూ.32,901లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి నల్లమోతు శేషయ్య, జూనియర్ అసిసెంట్ బడాటి వరప్రసాద్, పూజారి పుల్లయ్యశర్మ తదితరులు పాల్గొన్నారు.


నేడు మంత్రి పొంగులేటి పర్యటన

ఖమ్మంవన్‌టౌన్: రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణానికి, ఖమ్మంరూరల్ మండలం కొండాపురం గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలకు, గొల్లగూడెంలో సీసీ రోడ్లు, డ్రెయినేజీలకు, ఆటోనగర్‌లో, శ్రీరాంనగర్‌లో, ఇందిరమ్మ కాలనీలో, సాయి గణేష్‌నగర్‌లో, తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణి గ్రామంలో, బచ్చోడుతండాలో, బచ్చోడులో, హస్నాబాద్‌లో, సుబ్లేడులో సీసీ రోడ్లు, డ్రెయినేజీలకు శంకుస్థాపన చేయనున్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని త్రీటౌన్ హర్కారా బావిరోడ్, రంగనాయకుల గుట్ట పక్కన ఉన్న శ్రీ కృష్ణ సాయి ఆశ్రమం 25వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 15న అఖండ ధుని మంత్రం నిర్వహిస్తున్నట్లు ఆశ్రమం చైర్మన్ గడపాటి రామారావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆశ్రమంలో పోస్టర్లను ఆవిష్కరించారు.

తిరుపతమ్మ గోపయ్యల కల్యాణం



విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొస్తున్న దృశ్యం

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని గాంధీచౌక్‌లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో పెనుగంచిప్రోలు తిరుపతమ్మ గోపయ్య దంపతుల కల్యాణ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. పెనుగంచిప్రోలు నుంచి వచ్చిన తిరుపతమ్మ – గోపయ్య విగ్రహాలకు ఆలయ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు స్వాగతం పలికారు. ఊరేగింపుగా తీసుకొచ్చి ఆలయంలో కల్యాణం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలి



కామేపల్లి: బహుమతులు అందిస్తున్న గోపాల్‌రెడ్డి



ఖమ్మం స్పోర్ట్స్: కబడ్డీ పోటీల దృశ్యం

కామేపల్లి: నేటి యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని తెలంగాణ వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కామేపల్లి హైస్కూల్ హెచ్ఎం శైలా అధ్యక్షతన సీఎం కప్-2024 క్రీడాపోటీలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు, మెమోంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రవీందర్, ఎంఈఓ వెంకట్, కొండాయిగూడెం పీఏసీఎస్ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, ఉపాధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు,గింజల నరసింహారెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేసి, అభినందించారు. తహసీల్దార్ పీవీ.రామకృష్ణ, ఎంపీడీఓ సిలార్‌సాహెబ్ తదితరులు ఉన్నారు.

కూసుమంచి: మండల కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలు ముగిశాయి. ఆయా విభాగాల్లో క్రీడాకారులు ప్రతిభ చూపగా వారికి అధికారులు బహుమతులు ప్రదానం చేశారు. ఇన్‌చార్జ్ తహసీల్దారు కరుణశ్రీ, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఎంఈఓ రాయల వీరస్వామి, ఎస్సై శ్రీధరాచారి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం స్పోర్ట్స్: నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నగరస్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. బాలుర కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో, అథ్లెటిక్స్, ఉషూ, బ్యాడ్మింటన్ క్రీడల్లో పోటీలు జరుగుతున్నాయి. కార్పొరేషన్‌స్థాయి క్రీడా జట్లను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపుతామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ శిక్షకులు ఎం.డి.గౌస్, ఎం.డి. అక్బర్ అలీ, పీఈటీలు పీడీలు పాల్గొన్నారు.



తిరుమలాయపాలెంలో..



కూసుమంచి: విజేతలతో అధికారులు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 మధిర వీరబాబు - 98498 64638
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎన్. శేషయ్య - 99121 99148
జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957